క్లుప్తంగా

గ్రామాల్లో లోవోల్టేజీ సమస్యకు పరిష్కారం



విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న పీవీఎల్ శ్రీనివాసరాజు

కాళ్ల: గ్రామాల్లో లోవోల్టేజీ సమస్య లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేసేందుకు పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టినట్లు కాళ్ల విద్యుత్ శాఖ ఏఈ పి.రాంబాబు తెలిపారు. కాళ్ల మండలంలోని జక్కరం గ్రామంలో సుమారు రూ.5 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను మంగళవారం డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహారాజు, క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి శ్రీనివాసరాజు చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఈ రాంబాబు మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాల్లో నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేస్తున్నామని, దీనివల్ల గ్రామాల్లో లోవోల్టేజీ సమస్య లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా అవుతుందని చెప్పారు.

ఆటో కార్మికుల సంక్షేమానికి కృషి



భీమవరంలో ఆటో యూనియన్ నూతన కార్యవర్గాన్ని సన్మానిస్తున్న దృశ్యం

భీమవరం: ఆటో కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తామని ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఇంటి సత్యనారాయణ అన్నారు. మంగళవారం భీమవరం పట్టణ ఆటో యూనియన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం సందర్భంగా వ్యవసాయమార్కెట్‌యార్డు ఆవరణలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం భీమవరం పట్టణ అధ్యక్షుడిగా సత్యనారాయణ, వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్‌గా పంపన గోపి, ప్రధాన కార్యదర్శిగా మిండకుదురు రవి, ఉపాధ్యక్షుడిగా బేతాళ కమలాకర్, ములుగుర్తి కృష్ణ, సహాయ కార్యదర్శులుగా చెన్నంశెట్టి శ్రీనివాస్, నీలాపు రవి, అన్నవరం గబ్బర్ సింగ్, కిరణ్ కుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు ఇర్రింకి సురేష్ స్వామి, లక్కోజు సతీష్, కోశాధికారులుగా కోట రవి, కొప్పినీడి రాధాకృష్ణ బాబి తదితరులు ప్రమాణస్వీకారం చేశారు. నూతన కార్యవర్గాన్ని యూనియన్ సభ్యులు ఘనంగా సత్కరించారు.

కళ్లకు సంబంధించిన వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



చినఅమిరంలో హైస్కూల్లో మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి డాక్టర్ మహేశ్వరరావు

భీమవరం అర్బన్: కళ్లకు సంబంధించిన వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ మహేశ్వరరావు సూచించారు. భీమవరం మండలంలోని చినఅమిరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం గ్లకోమ వారోత్సవాల్లో భాగంగా కళ్లకు సోకే వ్యాధులు గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ మహేశ్వరరావు మాట్లాడుతూ గ్లకోమా అనేది కళ్లకు సంబంధించిన వ్యాధి, కంటిలోపల పీడనము పెరిగి కంటి నరాన్ని చచ్చుపడిపోయేటట్టు చేస్తుందన్నారు. అనంతరం నెమ్మదిగా కనుచూపు తగ్గిపోతుందని తెలిపారు. అనంతరం పలువురు వైద్యులు కళ్లకు సంబంధించిన వ్యాధులు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ ప్రొగ్రాం ఆఫీసర్ డాక్టర్ చందన, జిల్లా ఆరోగ్య శ్రీ కో ఆర్డినేటర్ డాక్టర్ కీర్తి, పీహెచ్‌సీ వైద్యాధికారిని ఎ అరుణకుమారి, నేత్ర వైద్యుడు బి. రామకృష్ణ, ప్రధానోపాధ్యాయురాలు వి.అనురాధ, ఎమ్‌పీహెచ్‌ఈవో అప్పారావు, జి. శ్రీనివాస్ పాల్గొన్నారు.

సొంత ఆలోచనలతో విద్యార్థులు ముందుకెళ్లాలి

భీమవరం: విద్యార్థులు సొంత ఆలోచనలతో ఉన్నత జీవితానికి నిచ్చెనలు వేయాలని బెంగుళూరు మైక్రోసాఫ్ట్‌శాఖలో డిజైనర్ గా పనిచేస్తున్న పవన్‌కుసుమ అన్నారు. భీమవరం శ్రీవిష్ణు ఉమెన్స్ ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం నిర్వహించిన టెక్నోవా 2కె24 జాతీయస్థాయి మహిళా సాంకేతిక సదస్సులో ఆమె మాట్లాడారు. దేశంలోని కార్పొరేట్ రంగం ఉద్యోగస్తుల నుంచి ఎటువంటి నైపుణ్యాలను ఆశిస్తుందో ఆ విధంగా నైపుణ్యాలను, ఆలోచనా తీరు, వ్యక్తిత్వాన్ని విద్యార్థులు రూపొందించుకోవాలన్నారు. కన్వీనర్ ఎ. శ్రీకృష్ణ మాట్లాడుతూ ఈ సదస్సులో 46 ఇంజినీరింగ్ కళాశాలలకు చెందిన సుమారు 400 మంది విద్యార్థులు పాల్గొన్నారన్నారు. ఈ సదస్సులో భాగంగా హ్యాకథాన్, ప్రాజెక్ట్ ప్రదర్శనలు, కోడింగ్ కాంటెస్ట్ పోటీలు, క్విజ్ ప్రోగ్రామ్స్, బిజినెస్ ఈవెంట్స్, టెక్నికల్ ట్రజర్ హంట్, జియో వాల్ కాంపిటేషన్, యంగ్ మేనేజర్, త్రీడి మోడలింగ్, స్పాట్ ఈవెంట్స్ వంటి వివిధ పోటీలను నిర్వహించినట్లు చెప్పారు. అనంతరం విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్స్ అందచేశారు.

ప్రజాసంక్షేమం కోసమే వైఎస్సార్ సీపీ ఆవిర్భావం



భీమవరంలో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



ఆకివీడు మండలం గుమ్ములూరులో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

భీమవరం: వైఎస్సార్‌సీపీ 14వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ అధ్యక్షుడు తోట భోగయ్య పార్టీ జెండాను ఆవిష్కరించగా పార్టీ నరసాపురం పార్లమెంట్ కన్వీనర్ గూడూరి ఉమాబాల తదితర నాయకులు కేక్ కట్ చేశారు. అనంతరం పార్టీకి చెందిన పలువురు నాయకులు మాట్లాడుతూ పేద ప్రజల కోసమే వైఎస్సార్ సీపీ పార్టీని సీఎం జగన్ మోహన్‌రెడ్డి స్థాపించారన్నారు. ప్రజాభిమానంతో ముందుకు సాగుతున్న వైఎస్సార్ సీపీని గద్దె దింపడానికి టీడీపీ, జనసేన, బిజెపి జట్టు కట్టాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రంధి రవితేజ, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కామన నాగేశ్వరరావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఏఎస్ రాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, పార్టీ నాయకులు మానేపల్లి నాగన్నబాబు, నల్లం రాంబాబు, మాదిరెడ్డి శ్రీనివాస్, ఐతా సభాపతి, పాలవెల్లి మంగ, కానుబోయిన వెంకటరమణ, అల్లూరి నాగవల్లి, గాదిరాజు రామరాజు, ముద్దల కరుణకుమార్, నందమూరి ఆంజనేయులు, యర్రంశెట్టి కొండ, సరిపిడకల వెంకటేశ్వరరావు, పెచ్చెట్టి ప్రసాద్ తదదితరులు పాల్గొన్నారు.

ఉండి: రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం వైఎస్సార్ సీపీ ఆవిర్భవించిందని ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం నిమ్మలపేట సెంటర్‌లో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఉండి పోలీస్‌స్టేషన్ వద్ద వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ గ్రామ అధ్యక్షుడు కరిమెరక మల్లిఖార్జున ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, సర్పంచ్ కమతం సౌజన్య బెనర్జీ, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి యేడిద వెంకటేశ్వరరావు, రాష్ట్ర జానపద కార్పొరేషన్ డైరెక్టర్ గులిపల్లి అచ్చారావు తదితరులు మాట్లాడారు. టీడీపీ, కాంగ్రెస్ పార్టీలు ప్రజలను నానా ఇబ్బందులకు గురి చేస్తున్న సమయంలో వారి బాధలు చూసిన వైఎస్సార్ బిడ్డ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్సార్ సీపీని ప్రారంభించారని అన్నారు. నాటినుంచి నేటివరకు ప్రజా సంక్షేమం కోసం అలుపెరుగని సేవ జరుగుతూనే ఉందన్నారు. మంచివారి పక్షంగా దేవుడు ఉంటాడని జగన్‌మోహన్‌రెడ్డి విషయంలో రుజువైందని అన్నారు. ఎంతగా అణిచేయాలని చూసినా అంతకు మించి కష్టపడి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారన్నారు. ఆయన పాలనలో రాష్ట్రంలో స్వర్ణయుగం మరోసారి కనిపించిదని అన్నారు. ఐదేళ్ల పాలన పూర్తి చేసుకున్న వైఎస్ జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బొక్కా వెంకటేశ్వర్లు, కరిమెరక మల్లికార్జునరావు, కరిమెరక శివ నాగరాజు, గెద్దా భోగేశ్వరరావు, బాలం తులసీ, జీ సుందర్‌కుమార్, అంగర రాంబాబు, బందెల ప్రమీల, బందెల జార్జ్, వీరమల్లు మల్లేశ్వరరావు, ఆరేడు సర్పంచ్ కట్రెడ్డి బ్రహ్మానందం, బడుగు బాలాజీ, మల్లువలస సత్యనారాయణ, జంపా నాగేశ్వరరావు, బూసీ వాల్టర్‌లాల్, గిరడ శ్రీను, అంగర సునీల్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండ.. వైఎస్సార్ సీపీ జెండా

ఆకివీడు: పేదలకు అండగా వైఎస్సార్‌సీపీ జెండా నిలుస్తుందని ఎలినాటి వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ తంగి పుష్కరరావు అన్నారు. మండలంలోని కాళింగగూడెం గ్రామంలో వైఎస్సార్ సీపీ వార్షికోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో పుష్కరరావు మాట్లాడుతూ పేదల అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని చెప్పారు. పలు గ్రామాల్లో, స్థానిక నగర పంచాయతీ పరిధిలో పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కేకులు కట్ చేసి, పేదలకు దుప్పట్లు, దుస్తులు పంపిణీ చేశారు. కుప్పనపూడిలో మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ నంద్యాల సీతారామయ్య, సిద్ధాపురంలో సర్పంచ్, ఉపసర్పంచ్‌లు చిట్టిబాబు, నారాయణరాజు, గుమ్ములూరులో మండల కమిటీ అధ్యక్షుడు అన్యెం కృష్ణ, మండల యూత్ అధ్యక్షుడు చిక్కాల రామాంజనేయులు(చిన్నా), పెదకాపవరంలో ఎంపీపీ కఠారి జయలక్ష్మి, నగర పంచాయతీలోని పలు వార్డుల్లో చైర్‌పర్సన్ జామి హైమావతి, వైస్‌చైర్మన్లు పుప్పాల పండు, వంగా జ్యోత్స్న, పట్టణ కమిటీ అధ్యక్షుడు అంబటి రమేష్, కౌన్సిలర్లు పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు.

గ్రామాల అభివృద్ధే ధ్యేయం



తుందుర్రులో సీసీ డ్రెయిన్‌కు శంకుస్థాపన చేస్తున్న జెడ్పీటీసీ కాండ్రేగుల నరసింహారావు

భీమవరం అర్బన్: గ్రామాలభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని జెడ్పీటీసీ సభ్యుడు కాండ్రేగుల నరసింహారావు అన్నారు. భీమవరం మండలంలోని తుందుర్రు గ్రామంలో రూ. 10 లక్షల నిధులతో నిర్మించే సీసీ డ్రెయిన్‌కు మంగళవారం జెడ్పీటీసీ కాండ్రేగుల నరసింహారావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 58 నెలల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామాల్లో సచివాలయాలు, ఆర్‌బీకే, విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్లు నిర్మించడంతో పాటుగా సీసీ రోడ్లు, డ్రెయినేజీలు నిర్మించారన్నారు. అంతేకాకుండా ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆరేటి వెంకట సత్య వీరాస్వామి నాయుడు, ఉప సర్పంచ్ మద్దా పోలు రాజు, జడ్డు తాతాలు, కోయ బాపనమ్మ, చీడే అమ్మాజీ, కోయ బుజ్జిబాబు, ఆరేటి చంద్రరావు, ఆరేటి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు



కోలనపల్లిలో ఓహెచ్‌ఆర్‌ను ప్రారంభించి తాగునీటిని అందిస్తున్న పీవీఎల్

కాళ్ల: గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు తెలిపారు. కాళ్ల మండలం కొలనాపల్లి గ్రామంలో జలజీవన్ మిషన్ ద్వారా నూతనంగా నిర్మించిన ఓహెచ్‌ఎస్‌ఆర్‌ను మంగళవారం ఆయన ప్రారంభించారు. అలాగే గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో 40 వేల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంకులు, రెండు సీసీ రోడ్లను పీవీఎల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజారంజక పాలన సాగిస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని రానున్న ఎన్నికల్లో ప్రజలంతా మరోసారి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఉండి నియోజకవర్గంలో టీడీపీ కంచుకోటను పగలగొట్టి వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేయాలని కోరారు. ఈ సందర్భంగా ప్రారంభించిన కుళాయిల ద్వారా మహిళలకు నీటిని అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పచ్చిగోళ్ళ సోమేశ్వరరావు, ఎంపీటీసీ వేగేశ్న సత్యనారాయణరాజు, వీవీఎస్ సోమరాజు, వేగేశ్న నాగరాజు, మాజీ ఎంపీటీసీ నారాయణరాజు, చింతల యేసురాజు, జొన్న ఏసుబాబు, దండు రాజన్‌రాజు, గుండుగోలను పేతురు, నాయకులు, కార్యకర్తలు గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

పేదరికమే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు



తుందుర్రులో ఇంటింటికీ తిరిగి సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న సర్పంచ్, తదితరులు

భీమవరం అర్బన్: పేదరికమే ప్రామాణికంగా కుల, మత, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని సర్పంచ్ ఆరేటి వెంకట సత్యవీరాస్వామి నాయుడు (పెద్దబ్బు) అన్నారు. భీమవరం మండలంలోని తుందుర్రు గ్రామంలో మంగళవారం గడప గడపకూ సంక్షేమం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఆరేటి పెద్దబ్బు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని తెలిపారు. ఏ ఇంటి గడప తొక్కినా ఆప్యాయంగా తోబుట్టువు వలే పిలుస్తున్నారన్నారు. రాష్ట్రంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి, నియోజకవర్గంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌కు మనమంతా అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మద్దా పోలు రాజు, జడ్డు తాతాలు, తదితర నాయకులు పాల్గొన్నారు.

మహిళలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి



భీమవరంలో మహిళా దినోత్సవ కార్యక్రమంలో మాట్లాడుతున్న ట్రాఫిక్ ఎస్సై నాగలక్ష్మి

భీమవరం: మహిళలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఆడపిల్లలు అపరిచిత వ్యక్తుల పట్ల ఏ విధంగా వ్యవహరించాలో చెబుతూ ఉండాలని భీమవరం ట్రాఫిక్ ఎస్సై వై. నాగలక్ష్మి అన్నారు. ప్రపంచ మహిళాదినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం మహిళా విభాగం ఆధ్వర్యంలో మంగళవారం భీమవరం అంకాల ఆర్ట్స్ అకాడమి భవనంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. డాక్టర్ మేళం జగదీశ్వరి మాట్లాడుతూ మహిళా ఉద్యోగులు విధులపట్ల చూపే శ్రద్ధలో కొంత ఆరోగ్యం పట్ల కూడా చూపించాలన్నారు. ఆరోగ్య సమస్యలపై అవగాహన పెంచుకోవల్సిన అవసరముందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిప్యూటీ అసిస్టెంట్ కమీషనర్ ఎం శేషకుమారి, సీడీపీఓ లక్ష్మీకాంతం, డాక్టర్ దేవసుధా, ఉద్యోగుల సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ వర్ధనపు రాజేష్‌కుమార్, మహిళా విభాగం కార్యదర్శి ఎస్ మానస, కోశాధికారిణి వి శైలజ, లలితకుమారి తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

భీమవరం (ప్రకాశంచౌక్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ భీమవరంలోని జిల్లా కార్యాలయం నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా ప్రజారవాణా అధికారి ఏ వీరయ్య చౌదరి మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలో మహిళా ఉద్యోగులకు కూడా తమ సంస్థ సముచితస్థానం కల్పించిందని, మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని ఆయన అన్నారు. మున్సిపల్ కమిషనర్ ఎం. శ్యామల మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, రాబోయే రోజుల్లో ఈ సంఖ్య మరింత పెరగాలని మహిళా సాధికారతే ధ్యేయంగా మనమంతా పనిచేయాలన్నారు. అనంతరం మహిళా ఉద్యోగులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎం. చిత్ర బాను, రంగ సాయి, ఎల్ గీతా వాణి, భీమవరం డిపో మేనేజర్ సత్యనారాయణమూర్తి, అకౌంట్స్ ఆఫీసర్ ఎస్ వి రావు అసిస్టెంట్ మేనేజర్లు సుధారాణి, ధనలక్ష్మి ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై ప్రచారం

వీరవాసరం: బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న పార్టీ వైఎస్సార్ సీపీ మాత్రమేనని వైసీపీ మండల కన్వీనర్ కడలి ధర్మారావు తెలిపారు .వీరవాసరం మండలంలోని అన్ని గ్రామాల్లోనూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో కూడిన కరపత్రాలను మంగళవారం ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ పార్టీని ఆశీర్వదించాలని కోరారు. గ్రామాల్లోని ప్రజాప్రతినిధులు, సర్పంచులు ఎంపీటీసీలు, జిల్లా మండల స్థాయి నాయకులు, బూత్ కన్వీనర్లు ,గృహ సారథులు, వైఎస్సార్ సీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సీఎం వైఎస్ జగన్ పాలన.. స్వర్ణయుగం

జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ



అర్బన్ హెల్త్ సెంటర్ భవన ప్రారంభోత్సవ సభలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ

ఆకివీడు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 58 నెలల పరిపాలన స్వర్ణయుగాన్ని తలపిస్తుందని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ అన్నారు. విప్లవాత్మకమైన సంస్కరణలు, మార్పులతో పారదర్శక పాలన అందిస్తూ, ప్రజల చెంతకే ప్రభుత్వ సేవలు అందించిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. మండలంలోని పెదకాపవరం, చినకాపవరం, అప్పారావుపేట, దుంపగడప, అయిభీమవరం, చెరుకుమిల్లి గ్రామాల్లో సచివాలయం, ఆర్బీకే, విలేజ్ క్లినిక్ భవనాల్ని, నగర పంచాయతీ పరిధిలోని అర్బన్ హెల్త్ సెంటర్ భవనాన్ని మంగళవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్‌పర్సన్ పద్మశ్రీ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆకలి చావులు లేవన్నారు. రైతన్నల ఆత్మహత్యల జాడేలేదన్నారు. అవినీతికి తావులేని పరిపాలన రాష్ట్ర ప్రజలకు అందుతుందని, అన్ని వర్గాల ప్రజలు ఆనందంతో జీవిస్తున్నారని చెప్పారు. సంక్షేమ పథకాలతో పేదలు ఆర్థికాభివృద్ధి చెందుతున్నారని, అలాగే పేదోడి సొంత ఇంటి కల నెరవేరిందన్నారు. అనారోగ్యంతో పేదోడి గుండె ఆగిపోకుండా రూ. 25 లక్షల వరకూ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ఉచితంగా వైద్యం అందిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ దవాఖానాలు కార్పొరేట్ ఆసుపత్రుల స్థాయికి ఎదిగే విధంగా చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. ఫ్యామిలీ డాక్టర్, జగనన్న ఆరోగ్య సురక్ష వంటి కార్యక్రమాల ద్వారా గ్రామీణ ప్రజలకు వైద్యం అందుబాటులోకి తీసుకువచ్చారని.. రానున్న ఎన్నికల్లో మళ్లీ సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని జెడ్పీ చైర్‌పర్సన్ పద్మశ్రీ కోరారు. కార్యక్రమంలో భీమవరం అసెంబ్లీ పరిశీలకులు మోటుపల్లి గంగాధరరావు, పెన్మెత్స గోపాల కృష్ణంరాజు, జెడ్పీటీసీ వేగేశ్న వెంకట్రాజు, ఎంపీపీ కఠారి జయలక్ష్మి, త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళీ, నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి, అర్బన్ హెల్ సెంటర్ చైర్మన్, నగర పంచాయతీ విప్ పడాల శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్లు పుప్పాల పండు, వంగా జ్యోత్స్న, ఏఎంసీ చైర్మన్ ఎస్కే.రసూల్‌బీబీ, మెప్మా అధ్యక్షురాలు మోరా జ్యోతి, మండల, పట్టణ వైఎస్సార్ సీపీ అధ్యక్షులు అన్యెం కృష్ణ, అంబటి రమేష్, శిరపు శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షుడు చిక్కాల చిన్నా, మాజీ ఎంపీపీ గొట్టుముక్కల బాబ్జీరాజు, కఠారి రామకృష్ణ(రాము) కేశవరావు, పాతపాటి శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

స్థల దాతలకు సత్కారం

చెరుకుమిల్లి గ్రామంలో సచివాలయం, ఆర్బీకే, విలేజ్ క్లినిక్ సెంటర్ భవనాల నిర్మాణానికి సుమారు 20 సెంట్ల స్థలంను విరాళంగా అందజేసిన దాతలు మంతెన సాయిబాబు, మంతెన జగన్నాథరాజులను జెడ్పీ చైర్‌పర్సన్ పద్మశ్రీ, జెడ్పీటీసీ యండగండి శ్రీను తదితరులు సత్కరించారు. అనంతరం జెడ్పీ చైర్మపర్సన్ దంపతుల్ని గ్రామస్తులు ఘనంగా సత్కరించారు.

ఉమాబాలను గెలిపించి బీసీలు సత్తా చాటాలి

పాలకోడేరు సభలో డీసీసీబీ చైర్మన్ పీవీఎల్



ఇళ్ల రిజిస్ట్రేషన్ పత్రాలను పంపిణీ చేస్తున్న పీవీఎల్, నరసాపురం ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాల

పాలకోడేరు: రానున్న ఎన్నికల్లో నరసాపురం ఎంపీగా గూడూరి ఉమాబాలను గెలిపించి బీసీల సత్తా చాటాలని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు పిలుపునిచ్చారు. పాలకోడేరులో ఎంపీపీ భూపతిరాజు చంటిరాజు అధ్యక్షతన జగనన్న ఇళ్ల లబ్ధిదారులకు మంగళవారం రిజిస్ట్రేషన్ పత్రాలను పీవీఎల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పీవీఎల్ మాట్లాడుతూ నరసాపురం చరిత్రలో ఇంతవరకూ క్షత్రియులు, కాపులు ఎంపీలు అయ్యారని, ఒక్క బీసీ కూడా ఎంపీ అవ్వలేదని అన్నారు. విద్యావంతురాలు, బీసీ అభ్యర్థిని అయిన గూడూరి ఉమాబాలకు వైఎస్సార్ సీపీ ఎంపీ సీటు కేటాయించడం గొప్ప విషయం అన్నారు. అందుకే ఆమెను గెలిపించి బీసీలు సత్తా చాటాలన్నారు. ఇళ్ల లబ్ధిదారులకు పూర్తి హక్కులు కల్పించాలనే ఉద్దేశ్యంతో రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లను రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తుందని చెప్పారు. మళ్లీ జగనన్న గెలిస్తేనే జగనన్న కాలనీలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను, ఉమాబాలను గెలిపించాలని కోరారు.

ప్రజల సంక్షేమం కోరుకునే ఏకైక సీఎం జగన్

ఎంపీ అభ్యర్థిని గూడూరి ఉమాబాల మాట్లాడుతూ దేవుడైనా కోరుకుంటేనే వరాలు ఇస్తాడని, కానీ మన జగనన్న అడగకుండానే వరాలు ఇస్తాడని అన్నారు. పుట్టిన బిడ్డ నుంచి వృద్ధుల వరకూ మన సంక్షేమానికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి దేశంలో ఒక్క జగనన్న మాత్రమే అని అన్నారు. మన ఆరోగ్యం కోసం, మన బిడ్డల చదువు కోసం, మన తల్లిదండ్రుల ఫించన్ కోసం, మన సొంతింటి కోసం ఇన్ని రకాలుగా ఆలోచించేది దేశంలో ఏ ముఖ్యమంత్రి లేడని, ఒక్క జగనన్న మాత్రమే అని ఉమాబాల నొక్కి చెప్పారు. పవన్ కళ్యాణ్, బీజేపీలను వెంటబెట్టుకుని చంద్రబాబు మళ్లీ మాయమాటలతో మన దగ్గరకు వస్తున్నాడని, ఎవరూ నమ్మవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంబీసీ చైర్మన్ పెండ్ర వీరన్న, సర్పంచ్ ఇంజేటి మరియమ్మ, ఎంపీపీ భూపతిరాజు చంటి రాజు, ఉండి ఏఎంసీ వైస్ చైర్మన్ చేకూరి సరేంద్రరాజు, కటిక శ్రీదేవి, ఉప సర్పంచ్ దెందుకూరి వెంకటరాజు, కొత్తపల్లి కాశీ విశ్వనాథరాజు, కునాధరాజు కృష్ణంరాజు, సర్పంచులు ఛాంబర్ మండల అధ్యక్షుడు భూపతిరాజు వంశీకృష్ణంరాజు, గొట్టుముక్కల గోపాలకృష్ణంరాజు, డాక్టర్ డీఆర్ స్వర్ణలత, పాలా రాధాకృష్ణ, బొక్కా రాంబాబు, శివకోడు హనుమంతరావు, సర్పంచులు జంగం సూరిబాబు, చిల్లా అనూష, కడలి నాగేశ్వరి, కడలి విజయలక్ష్మి, వైస్ ఎంపీపీలు షోడదాసి నరేష్, ఆదాడ లక్ష్మీ తులసి తదితరులు పాల్గొన్నారు.

100 మందికి పట్టాల పంపిణీ



దిరుసుమర్రులో లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పట్టాలు అందజేస్తున్న దృశ్యం

భీమవరం అర్బన్: అర్హులందరికీ సొంతిల్లు సాకారం చేయాలన్న కృత నిశ్చయంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చర్యలు తీసుకుంటున్నారని నరసాపురం పార్లమెంట్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గూడూరి ఉమాబాల, వైఎస్సార్ సీపీ యువనాయకులు గ్రంధి రవితేజ అన్నారు. భీమవరం మండలంలోని దిరుసుమర్రు గ్రామంలో మంగళవారం 100 మంది ఇళ్ల స్థలాల లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ చేయించి పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా నరసాపురం పార్లమెంట్ అభ్యర్థి గూడూరి ఉమాబాల, యువనాయకులు గ్రంధి రవితేజ మాట్లాడుతూ 2014లో చంద్రబాబు నెరవేరని 600 హామీలు ఇచ్చి తీరా అధికారం చేపట్టాక రాష్ట్ర ప్రజలను నిలువునా మోసం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోళ్ల బాలకృష్ణ, ఎంపీటీసీ సభ్యులు తేలి జోషఫ్ రవికుమార్, కేతా నాగమణి, అల్లూరి నరసింహరాజు తదితరులు పాల్గొన్నారు.

రామలింగేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

భ్రమరాంబ సమేత రామలింగేశ్వరస్వామిని వైఎస్సార్ సీపీ యువనాయకుడు గ్రంధి రవితేజ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అఖండ అన్నసమారాధనను గ్రంధి రవితేజ ప్రారంభించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లను ఆలయ ఏర్పాట్లను ఆలయ కమిటీ చైర్మన్ అల్లూరి బంగార్రాజు, కలిదిండి పేర్రాజు, మైగాపుల గంగారామ్, ఇళ్ల బాబు, నక్కా రామోజీ, కొప్పెర్ల సత్యనారాయణ, చెన్ను త్రిమూర్తులు, నక్కా పండు, చిట్టూరి శ్రీనివాస్, కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

ఓటరు చైతన్య సదస్సు

పాలకొల్లు సెంట్రల్: సమాజాన్ని అభివృద్ధి చేసుకునే ఆయుధం మన చేతుల్లోనే ఉందని అదే ఓటు అని రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు శిరిగినీడి రాజ్యలక్ష్మి అన్నారు. మంగళవారం స్థానిక దాసరి నారాయణరావు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఓటరు చైతన్య సదస్సు నిర్వహించారు.